ప్రజాశక్తి

మంగళవారం 3 అక్టోబర్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరులో గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిషనర్, ప్రజాప్రతినిధులు

వార్తలు లోపలి పేజీల్లో



నరసరావుపేటలో గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశకర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్‌ఒ తదితరులు

మహాత్మా గాంధీకి ఘన నివాళులు



చిత్రలేఖనం పోటీలకు ఉత్సాహంగా..

గాంధీ జయంతి సందర్భంగా నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా వివిధ పాఠశాలల నుండి 1300 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలను మంగళవారం ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

6లో

సామాన్యులకు దూరంగా రైలు

- మార్కాపురం మార్గంలో పగటి పూట రైళ్ల రద్దు
- స్లీపర్ బోగీలు తగ్గించి ఎసిబోగీలు పెంపు
- ప్రత్యేకం పేరుతో ఛార్జీల మోత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



పేదల ప్రయాణానికి కీలకమైన, ఎంతో ఉపయోగపడే రైల్వే వ్యవస్థ క్రమంగా సామాన్యులకు దూరమవుతోంది. నరసరావుపేట మార్గంలో ప్రస్తుతం పగటి వేళ ఒక్కరైలే నడుస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి 10.30 గంటలకు మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ వెళ్లిన తరువాత మళ్లీ ఈ మార్గంలో తిరిగి మరుసటి రోజు సాయంత్రం 4.30 గంటల వరకు రైళ్లు లేవు. సాయంత్రం 4.30 గంటలకు గుంటూరు-తిరుపతి రైలువచ్చే వరకు మినహా మరొకటి లేదు. గత నెలవరకు ఈ మార్గంలో పగటి సమయంలో ఆరు రైళ్లు నడిచేవి. తొలుత వారంపాటు రద్దు చేశామని చెబుతూ తరువాత క్రమంగా పొడిగిస్తున్నారు.

గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో నిర్వహణపనుల పేరుతో 14 రైళ్లను వారం పాటు రద్దుచేశారు. కొన్నింటిని ఈనెల 2 నుంచి 8వ తేదీ వరకు, మరికొన్నింటిని 3 నుంచి 9వ తేదీ వరకు నిలపేశారు. ఇందులో కాచిగూడ-గుంటూరు, గుంటూరు-విజయవాడ, కాచిగూడ-నడికుడి, గుంటూరు-డోన్, విజయవాడ-హుబ్లీ, రేపల్లె మార్కాపురం రోడ్డు, గుంటూరు-మార్కాపురం రోడ్డు, తెనాలి-మార్కపురం రోడ్డు మధ్య రైళ్లను సోమవారం నుంచి ఈనెల 8వ వరకు రద్దు చేశారు. దీంతో గుంటూరు నుంచి నర్సరావుపేట, వినుకొండ-మార్కపురం వరకు మధ్యలోని అనేక గ్రామాలకు వెళ్లే ప్రయాణికులంతా ఆర్‌టిసి బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించక తప్పడంలేదు.

పెరుగుతున్న ఎసి బోగీలు...

సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్‌లో సాధారణ బోగీలు తగ్గించి ఏసీ బోగీలు పెంచుతున్నారు. ఏసీల పేరుతో భారీ వసూలు చేయడం పరిపాటైంది. స్లీపర్, సాధారణ బోగీలు సంఖ్య తగ్గించి ఎసి బోగీలు పెంచుతున్నారు. దీంతో 60 శాతం అధిక ఛార్జీలతో ఏసీ బోగీలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రధానంగా సికింద్రాబాద్-భువనేశ్వర్, హౌరా మధ్య నడిచే విశాఖ, ఫలక్‌నూమా, భువనేశ్వర్-బెంగుళూరు, సికింద్రాబాద్-తిరుపతి నారాయణాద్రి సూపర్‌ఫాస్టులో ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ బోగిలు రెండు తగ్గింగి ఏసీ బోగీలు పెంచడం వల్ల మధ్యతరగతి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వందేభారత్ పేరుతో నడుపుతున్న సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్‌లలో ఛార్జీల మోత మోగుతోంది. తాజాగా సికింద్రాబాద్ నుంచి చెన్నై సెంట్రల్‌కు (వయా రేణిగుంట) వందే భారత్‌రైలు ప్రారంభమైంది. సికింద్రాబాద్ తిరుపతి మధ్య వందేభారత్‌కు సాధారణ టిక్కెట్టు రూ.1625, ఎగ్జిక్యూటివ్ క్లాస్ రూ.3080 చెల్లించాల్సి ఉంది. ఇంతమొత్తం సామాన్యుడు చెల్లించలేని స్థితి నెలకొంటోంది. గతంలో ఉన్న ప్యాసింజర్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్పు చేసి ఛార్జీల భారం మోపారు. గుంటూరు-రాయగడ, రేపల్లే-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు మార్పు చేసి ఏసీ బోగీలు పెంచారు.

ప్రత్యేకం అంటూ బాదుడు...

సాధారణ రైళ్లను రద్దు చేస్తూ అదనపు ఛార్జీల వసూలుకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ప్రయాణికుల నుంచి ఎక్కువ ఛార్జీల కోసం ఈ విధంగా ప్రణాళికలు మారుస్తున్నారు. రద్దీ మార్గాల్లో నవంబరు 15 వరకు ప్రత్యేక రైళ్లను నడపాలని దక్షిణమధ్య రైల్వే నిర్ణయించింది. సహజంగా వేసవిలో రద్దీని తట్టుకునేందుకు ప్రత్యేక రైళ్లను నడుపుతారు. ఇటీవల కాలంలో ఏడాదికి 9 నెలల పాటు నడుపుతున్నారు. తాజాగా రెండు నెలలపాటు ప్రత్యేక రైళ్లను నడపటం ద్వారా అదనపు ఛార్జీల రూపంలో ప్రత్యేక బాదుడు కొనసాగించేందుకేనని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



వివరాలు వెల్లడిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు

నేటి నుండి సిపిఎం పాదయాత్ర

- ఉదయం 9 గంటలకు ఉండవల్లిలో ప్రారంభించనున్న కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్
- వివరాలు వెల్లడించిన జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా చైతన్య పాదయాత్ర మంగళవారం ఉదయం 9 గంటలకు ఉండవల్లిలో ప్రారంభమవుతుందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. పాదయాత్రను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ ప్రారంభిస్తారని చెప్పారు. ఈ మేరకు సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. 12వ తేదీ వరకూ కొనసాగే పాదయాత్రకు ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా బృందం దృష్టికి తేవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం 16న మంగళగిరిలోని కార్పొరేషన్

▶ 2లో

పాదయాత్ర షెడ్యూల్

మంగళవారం ఉదయం 9 గంటలకు ఉండవల్లి సెంటర్లో ప్రారంభం. ఉండవల్లి, పెనుమాక, ఎర్రబాలెం, కృష్ణ నగర్ ప్రాంతాల్లో పర్యటన. 4న ముగ్గురోడ్డు, కృష్ణుడు గుడి సెంటర్, బోసు బొమ్మ సెంటర్, కెఎల్ రావు కాలనీ, సీతానగరం, మహానాడు, సుందరయ్య నగర్‌లో పాదయాత్ర. 5. క్రిస్టియన్‌పేట, అమరారెడ్డి కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, కుంచనపల్లి, ప్రాతూరులో పర్యటన. 6న గుండిమెడ, చిర్రావూరు, నూతక్కి, మెల్లంపూడి, కొలనుకొండలో యాత్ర. 7న వడ్డేశ్వరం, ఇప్పటం, ఆత్మకూరు, పెదవడ్లపూడి, రేవేంద్రపాడు, శృంగారపురం, పెదపాలెం వరకు పాదయాత్ర. 8న పేరకలపూడి, సుక్కపల్లివారిపాలెం, తాడిబోయిన వారిపాలెం, ఈమని, దుగ్గిరాల, మంచికలపూడిలో పర్యటన. 9న తుమ్మపూడి, చిలువూరు, కాజా, చినకాకాని, 10న మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు, పాత మంగళగిరి, మెయిన్ రోడ్డు, విజెడి డిఎల్‌బి కాలేజీ వరకూ పాదయాత్ర. 11న కొండ ప్రాంతం, మూడో వార్డు, విజె డిగ్రీ కాలేజీ వరకు, 12న నవులూరు, బేతపూడి, కురగాల్లు, నిడమర్రు వరకు కొనసాగింపు, ముగింపు సభ.

వార్త మెయిన్ పేజీలో


ప్రమాదానికి గురైన కారులో మృతదేహాలు


ప్రమాదంలో నుజ్జయిన కారు


కారును ఢీకొట్టిన లారీ


ఆస్పత్రి వద్ద విలపిస్తున్న మృతుల కుటుంబీకులు

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణానికి సమీపంలోని మార్కాపురం రోడ్డు పసుపులేరు బ్రిడ్జి వద్ద సోమవారం తెల్లవారుజామున వాటిల్లిన న్రపమాదంలో కొమ్మతోటి నవీన్ (24), యెహోషువ (22), రాజాల శివారెడ్డి (21) మృతి చెందారు. కారును సంగం డెయిరీ పాల లారీ ఢీ కొట్టడంతో ప్రమాదం వాల్లింది.

నేటి నుండి సిపిఎం పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం వద్ద, తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 20 వేలకుపైగా పేద కుటుంబాలు వివిధ స్థలాల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్నాయని, వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల వేతనాలు ప్రతినెల సక్రమంగా ఇవ్వాలని, పెరుగుతున్న అవసరాలకు తగిన విధంగా సిబ్బందిని పెంచాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, తాగునీటిని కూడా అందించలేని స్థితిలో కార్పొరేషన్ ఉందని విమర్శించారు. సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ నియోజకవర్గంలో అసైన్డ్ భూముల వివరాలను ప్రభుత్వం తెలియజేయడం లేదన్నారు. మున్సిపాలిటీలకు, పంచాయతీలకు ఎన్నికలు లేకపోవడం వలన అనేక నిధులు నిలిచిపోయాయని అన్నారు. ఇక్కడ పరిపాలనంతా ఎమ్మెల్యే ఆర్కే కనుసన్నల్లో జరుగుతోందని విమర్శించారు. సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, ఎం.పకీరయ్య పాల్గొన్నారు.


గుంటూరు

గాంధీజీకి నివాళులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పలుచోట్ల పూలమాలలేసి నివాళు లర్పించారు. జయంతి సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఫిరంగిపురం మండలం పొనుగుపాడులో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కనుమర్లపూడి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వంకాయలపాటి మాధవరావు, గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్ మస్తాన్‌వలి మాట్లాడారు. ఐ.నాగేశ్వరరావు, కె.రవి, కె.హనుమంతరావు, డి.రంగారావు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కాకుమానులో తహశీల్దార్ కార్యాలయంలో చిత్రపటానికి తహశీల్దార్ ప్రసాద్ పూలమాలలేసి నివాళు లర్పించారు. పొన్నూరు మండలం కసుకర్రులో మాజీ సర్పంచ్ జక్కా శ్రీనివాస్ నివాళులర్పించారు. ఎ.రాముడు, బ్రహ్మం, కరీముల్లా, కె.నాగేశ్వరరావు, వి.పిచ్చయ్య, కె.అమర్, డి.గోపి పాల్గొన్నారు. గుంటూరులోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు అడిషనల్ ఎస్పీ సుప్రజ, క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు పూలమాలలేసి నివాళు లర్పించారు. గాంధీ చూపిన అహింసా మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో ఎఆర్ ఆర్ఐలు థామస్‌రెడ్డి, రమేష్ కృష్ణన్ పాల్గొన్నారు.


పొనుగుపాడు


కాకుమాను


మున్సిపల్ కమిషనర్, చైర్మన్ నుండి అవార్డును అందుకుంటున్న ఎఎంజి సంస్థ సిఇఒ

ఎఎంజి పాఠశాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట పురపాలక సంఘం స్వచ్ఛత లీగ్ 2.0 భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎఎంజి పాఠశాలకు స్వచ్ఛ సర్వేక్షన్ బెస్ట్ అవార్డును ప్రదానం చేసినట్లు ఎఎంజి సంస్థ సిఇఒ బి.మాసిల మణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. గోవిందరావు మాట్లాడుతూ ఈ సంస్థలో పాటిస్తున్న స్వచ్ఛతను మున్సిపాలిటీ గుర్తించిందన్నారు. పరిసరాలు శుభ్రతంగా ఉంటే విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎఎంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి తరపున సంస్థ సిఇఒను సన్మానించి అవార్డును అందజేశారు. తొలుత గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, శానిటరీ ఎన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, హెచ్ఎం కృపాదానం పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

యువతలో చైతన్యం తేవాలి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నవ యువతరం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. ఫౌండేషన్ 3వ వార్షికోత్సవాలను నరసరావుపేటలో పల్నాడు రోడ్డులోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. కలెక్టర్ ఫౌండేషన్ తన సేవలను విస్తృతం చేయాలని, యువతను చైతన్యపరచాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు, బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా టెక్ ఐ కాన్ సహారంతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఉచిత కంటి శిబిరం, ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. అనంతరం నవయువతరం ఫౌండేషన్ నూతన మహిళ విభాగంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నిర్మల, సీరియల్ నటులు శివ, వెంకటేష్, న్యూస్ యాంకర్ సిరాజ్, ఫౌండేషన్ చైర్మన్ సిహెచ్. సుమలత పాల్గొన్నారు.



చంద్రబాబు అరెస్టుపై టిడిపి దీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి


చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడాన్ని నిరిస్తూ టిడిపి చేపట్టిన దీక్షలో సోమవారం టిడిపి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు కె.అచ్చం నాయుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్, టిడిపి రాష్ట్ర నాయకులు పట్టాభి సీతారామయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జైలు నుంచి బయటకు వచ్చేంతవరకు ఆందోళన చేస్తామని అన్నారు. అవినీతి మచ్చలేని నాయకుడుపై కేసులు బనాయించి అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. పోలీసులు షట్టపరంగా వ్యవహరించకుండా జగన్ చెప్పినట్లు చేస్తున్నారని వారిపై టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దీక్షలో సంఘీభావంగా టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, డి.రాజు, జి.ధనుంజయరావు, వి.ఆశాబాల, ఎ.భూలక్ష్మి, టి జానకి దేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

టిడిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, నాయకులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రజాస్వామ్యాన్ని విఘాతం కలిగిస్తూ రాజ్యాంగ వ్యతిరేక శక్తులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాయని మాజీ మంత్రి అలపాటి రాజన్న ప్రసాద్ విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ ఆ పార్టీ సోమవారం చేపట్టిన సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. తొలుత నందమూరి తారక రామారావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీక్ష శిబిరాన్ని టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సందర్శించి మాట్లాడగా జనసేన నాయకులు మద్దతు తెలిపారు. కె.వీరయ్య, వి.సామిరెడ్డి, బి.చిన్న కోటిరెడ్డి, కె.అమృతరాజు, ఎం.గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

గాంధీ జయంతి సందర్భంగా కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-తెనాలి

ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను ఆయన సత్కరించారు. కమిషనర్ ఎం.జస్వంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బయటకు రావటానికి కూడా భయపడిన కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పారిశుధ్య కార్మికులు విశిష్టమైన సేవలందించారన్నారు. పారిశుధ్యం మెరుగుకు అధికారులు, పారిశుధ్య కార్మికులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా తమవంతు సహకరించాలన్నారు. తొలుత గాంధీ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పురపాలక సంఘ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దుబాయ్‌బాబు, ఇస్మాయిల్, అనిల్, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, వై.అనుపమ, జి.ప్రసాద్, షేక్ బాజిహుస్సేన్, ఎం.సుబ్బారావు, వై.లక్ష్మీనారాయణ, మెప్మా సిఎంఎవోలు మాధవరావు, అరుణ, హార్టీ కల్చర్ ఆఫీసర్ శేషుబాబు, బెల్లంకొండ వెంకట్, వానిటరీ సెక్రటరీలు, నగరదీపికలు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



తెనాలిలో కార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

70 మంది మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ ప్రముఖ పాత్ర పోషించారని, అహింసా, శాంతి మార్గాల ద్వారా బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగించారని పొన్నూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఆయన సేవలను కొనియాడారు. సోమవారం బాపూజీ, భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు బహుకరణ, సత్కారం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పొన్నూరు శాఖ ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సభలో స్థానిక ఎస్ టి ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి హరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. తొలి రైల్వే శాఖ మంత్రిగా పనిచేస్తూ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. అనంతరం శ్రీనివాసరావు చేతుల మీదుగా స్థానిక మున్సిపల్ పారిశుధ్య కార్మికులను 70 మందిని ఘనంగా సన్మానించి, నూతన వస్త్రాలు బహుకరించారు. సభలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం పొన్నూరు శాఖ జనరల్ సెక్రెటరీ మర్రిరెడ్డి సాంబిరెడ్డి,ఉపాధ్యక్షులు ఎన్ శివప్రసాద్, కార్యదర్శి పి సాంబిరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



600 మంది పారిశుధ్య కార్మికులకు స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

పారిశుధ్య కార్మికులు చేసే సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 600 మంది పారిశుధ్య కార్మికులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం కార్మికులను సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యంగా జీవించగలమని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పరిశుభ్రత అంశాన్ని ప్రతిఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలన్నారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిషనర్ శారదా దేవి మాట్లాడుతూ గృహాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఊరు శుభ్రంగా ఉంటుందని, తద్వారా ప్రజలు ఆరోగ్యకర జీవనం సాగించేందుకు వీలవుతుందన్నారు. పరిసరాల శుభ్రత కోసం ప్రతిఒక్కరూ రోజు కొంత సమయం కేటాయించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికులు నిత్యం శ్రమిస్తుంటారని అన్నారు. కొవిడ్ సమయంలో వారు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రతినిధులు మాట్లాడుతూ కార్మికుల సేవలను కొనియాడారు. పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యంగా జీవించగలమని అన్నారు. ఆరోగ్యంగా జీవించాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంటిఎంసీ అడిషనల్ కమిషనర్ హేమామాలిని, డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డిశివారెడ్డి, ఏసీశ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వైస్ ప్రెసిడెంట్ శెట్టి కేశవరావు,శెట్టి రామకష్ణ,గోపు నాగ రాజేష్,మున్నంగి వివేకానంద రెడ్డి, రమేష్, సుకుమార్ రెడ్డి, పలగాని శ్రీకాంత్, నాగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండ, గుండిమెడ గ్రామంలో మంగళవారం విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగనుంది. కే ఎల్ యు రోడ్డు లో విద్యుత్తు లైన్లు మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్న ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మంగళగిరి విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు గ్రామాల ప్రజలు విద్యుత్ అంతరాయాన్ని గమనించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

గుంటూరులో పోయిన ఫోన్ హైదరాబాదులో రికవరీ

ప్రజాశక్తి - గుంటూరు సిటి

నగరంలో పోయిన ఫోన్‌ను హైదరాబాదులో రికవరీ చేసి బాధితుడైన రఘురామిరెడ్డికి సోమవారం అడిషనల్ ఎస్పీ సుప్రజ అందుచారు. మంగళగిరి బెటాలియన్ కమాండెంట్ సుబ్బారెడ్డి మేనల్లుడు రఘురామరెడ్డి తన సాంసంగ్ గెలాక్సీ సెల్ ఫోన్ ను కొద్దిరోజుల క్రితం నగరంలో పోగొట్టుకున్నాడు. వెంటనే గుంటూరు జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన సీఈఐఆర్ ఫోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, ఐటీ కోర్ నోడల్ అధికారిగా ఉన్న ఎస్పీ సుప్రజ సూచనలతో, ఎస్ఐ శ్రీనాధ్ , ఎయస్ఐ రాందాస్ రెడ్డి సెల్ ఫోన్ కు సంబంధించన ఈ.ఎం.ఐ నెంబర్ హైదరాబాదు లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ ఐ.టీ పోలీసుల సహాయం తీసుకుని హైదరాబాద్ నుండి సోమవారం ఫొన్ ను తెప్పించి రఘురామిరెడ్డి అందించారు.





ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి- తెనాలి :మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. 11వ అదనపు జిల్లా జడ్జి మాలతి ఆదేశాల మేరకు నిర్వహించిన సదస్సులో ఖైదీలు, వారి హక్కులను రెండవ అదనపు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ జె.శ్రీసీత వివరించారు. సత్ప్రవర్తనతో మెలగాలని, అధికారులు, తోటి ఖైదీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఖైదీలకు ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ కష్ణారావు, భార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎం వేణుగోపాలరావు, కె చంద్రశేఖర్, న్యాయవాదులు కిషోర్, మహేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సరళ, పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కట్టావారిపాలెంకు చెందిన యువకుడు అదశ్యమయ్యాడు. తండ్రి మందలించాడనే కారణంతో యువకుడు ఇంటినుంచి వెళ్లిపోయాడు. కట్టావారిపాలెంకు చెందిన బెజగం ఆనంద్ సత్తెనపల్లి లోని ఫ్లెక్సీ షాప్ లో పనిచేస్తాడు. సుమారు 20 రోజుల క్రితము సదరు ఫ్లెక్సీ షాప్ యజమాని, ఆనంద్ తండ్రి యోహానుకు ఫోన్ చేసి మీ కుమారుడు మద్యం తాగుతున్నాడని చెప్పటంతో తండ్రి మందలించడంతో యువకుడు ఇంటినుంచి వెళ్లిపోయాడు. యువకుడు తండ్రి యోహాను సత్తెనపల్లి రూరల్ పోలీసులకు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు.రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి కార్యాలయం వద్ద కారు కలకలం

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని బైపాస్‌రోడ్డు వైసిపి కేంద్ర కార్యాలయం వద్ద సోమవారం ఓ కారు కలకలం రేపింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ వైసిపికి చెందిన మల్లికార్జునరెడ్డి రూ.16 కోట్ల తన ఆస్తిని కాజేసి మోసం చేశారని కారుపై స్టిక్కర్లు అంటించి కార్యాలయం వద్ద ప్రత్యక్షం కావడంతో స్థానికంగా సంచలనం సృష్టించింది. తాను సిఎం జగన్‌నే నమ్ముకున్నానని, న్యాయం చేయాలని, లేదంటే ఆత్మహత్య చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలనిక కారుపై స్టిక్కర్లు అంటించి ఉన్నాయి. కారు అక్కడే వదిలేసి వెళ్లిన అజ్ఞాత వ్యక్తి ఎవరో పోలీసులు ఆరా తీసుకున్నారు. కారు మీద అంటించిన స్టిక్కర్‌పై సెల్ నెంబర్ 9502926700 రాసి ఉంది.

చందవరంలో పట్టపగలు చోరీ

ప్రజాశక్తి - నాదెండ్ల

చందవరంలోని వినాయకుని గుడి సమీపంలో నివాసం ఉంటున్న చేరెడ్డి రామాంజనేయ రెడ్డి ఇంట్లో ఆదివారం మధ్యాహ్నం చోరీ జరిగింది. ఆదివారం ఉదయం రామాంజనేయ రెడ్డి నారు కోసం మార్టూరు వెళ్ళగా అతని భార్య పొలం వెళ్ళింది. సాయంత్రం నాలుగు గంటల సమీపంలో వారు ఇంటికి తిరిగి రాగా తలుపులకు వేసి ఉన్న తాళం, బీరువా తాళం తెరిచి ఉన్నది. బీరువాలో ఉన్న బంగారం, లక్షా డెబ్బై వేల రూపాయల నగదు అపహరణకు గురైనట్లు నిర్ధారించుకుని జరిగిన దొంగతనంపై రాత్రి నాదెండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



రాజధానిలో నిరసన దీక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లోని రైతు దీక్షా శిబిరాలలో రైతులు,మహిళలు,రైతు కూలీలు సోమవారం నిరశన దీక్షలు చేపట్టారు.మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి స్మరించు కున్నారు.తుళ్లూరు శిబిరంలో మహాత్మా గాంధీ బోధనలను మననం చేసుకుంటూ చెడు చూడకు..చెడు కనకు,చెడు మాట్లాడకు..అంటూ కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని, చెవులు,నోరు మూసుకొని ప్రభుత్వ దుర్మార్గపు పోకడలపై నిరసన తెలిపారు. చంద్ర బాబు కేసులో సత్యమే గెలుస్తుందని అన్నారు. వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం, ఉద్దండరాయునిపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.



చేనేత రంగం సమస్యలపై గాంధీజీ చిత్రపటానికి చేనేత కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి : వ్యవసాయ తర్వాత అతిపెద్ద రంగమైన చేనేత రంగంలో కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని, అయినా పాలకులు పట్టించుకోవడం లేదని చేనేత కార్మిక సంఘం నాయకులు ఆవేదన వెలిబుచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా ఫణిదం చేనేత సొసైటీలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు అమలు చేయాల్సి 11 రకాల రిజర్వేషన్లను అమలు చేయకపోగా వివిధ రకాలుగా జీఎస్టీ విధించారని విమర్శించారు. జీఎస్టీని ఎత్తేయడంతోపాటు రాయితీలు అమలు చేయాలని కోరారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం, పి.ప్రభాకర్, జి.సుసులోవ్, వి,శ్రీనివాసరావు, ఏసురత్నం, బి.పానకాలు, సాంబశివరావు, నాగభూషణం పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి ప్రెస్‌క్లబ్ వినతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట : మీడియా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ప్రెస్‌క్లబ్ సభ్యులు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం విగ్రహానికి వినతిపత్రమిచ్చారు. నాయకులు సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టులపై భౌతికదాడులు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేధింపులకు పాల్పడుతు న్నాయని విమర్శించారు. మీడియాపై దేశవ్యాప్తంగాఅప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోందని, అయినా జర్నలిస్టుల హక్కులను కాపాడ్డానికి చట్టసభలు ఏమీ చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజాస్వామ్యాన్ని, జర్నలిజాన్ని బతికించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనేక నిబంధనల పేరుతో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అరకొరగానే ఇచ్చారని, అర్హులందరికీ గుర్తింపు కార్డుల జారీతోపాటు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కరోనా సమయంలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎన్.బాబ్జిరావు, అధ్యక్షులు ఎ.గిరి, కార్యదర్శి అబ్దుల్ సత్తార్, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి, ప్రెస్‌క్లబ్ సభ్యులు శ్రీనివాసరావు, హసన్‌వలి, కళ్యాణ చక్రవర్తి, విజయ కుమార్, నారాయణ స్వామి, వెంకట రావు, కిషోర్, ఎన్.శ్రీనివాసరావు, ఫయజ్ పాల్గొన్నారు.



ఈశ్వర్‌రెడ్డికి పురస్కారం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణ సమీపంలోని లింగంగుంట్లకు చెందిన పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, గుంటూరు జిల్లా తెనాలి పట్టనానికి చెందిన వజ్రాల రామలింగాచారికి జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెదకాపర్తిలో గాంధీ గుడి వారు నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. సేవా కార్యక్రమాలతోపాటు గాంధీ సిద్ధాంతాలు ప్రచారం చేస్తున్న వీరిని సత్కరించారు.



గాంధీజీ స్ఫూర్తితో నవసంకల్పం

- పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పిలుపు
- జాతిపితకు జిల్లా వ్యాప్తంగా ఘన నివాళులు



వినుకొండ

మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించారు. కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గాంధీజీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలేశారు.

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

గాంధీజీ స్ఫూర్తిగా కొత్త సంకల్పం తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి కలెక్టర్ పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతికి మహాత్మా గాంధీజీ గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు. అహింసాయుత పద్ధతిలో ఎన్నో ఉద్యమాలకు మార్గదర్శకత్వం చేశారని, ఆయన అహింసా మార్గం యావత్ ప్రపంచానికి గొప్ప మార్గాన్ని చూపిందని, కొనియాడారు. లాల్ బహదూర్ శాస్త్రి గొప్ప పరిపాలనా దక్షులన్నారు. నైతిక విలువలకు మారు పేరుగా నిలిచారని చెప్పారు. జై జవాన్, జై కిసాన్ అంటూ పిలుపునిచ్చి గొప్ప ప్రేరణ కల్పించారని అన్నారు. కార్యక్రమంలో జెసి శ్యాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఆర్ఓ వినాయకం పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినులకు క్రీడా దుస్తులు పంపిణీ

గాంధీ జయంతి సందర్భంగా నరసరావుపేటలోని ఏ.పీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో బాలికలకు ఎన్ఇసి విద్యాసంస్థలు, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అభిమానులు అందజేసిన నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్లును వైసిపి నాయకులచే పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిల్లా పెన్షన్స్ అసోసియేషన్ సంఘ భవనంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. అధ్యక్షులు ఎం.సుబ్బారావు, గౌరవాధ్యక్షులు జి.అప్పిరెడ్డి, కార్యదర్శి సిసి ఆదేయ్య, కోశాధికారి జి.రాఘవయ్య, జాయింట్ సెక్రెటరీ పి.నాగభూషణం, సభ్యుల ఎ.వెంకటేశ్వర్లు ,షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని పాఠశాలలు, సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో చిత్రపటానికి తహశీల్దార్ జి.అంకారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో డిప్యూటీ తహశీల్దార్ బాల వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మాదిరాజు చంద్రశేఖర్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, వైసిపి యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు పడాల శివారెడ్డి, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎస్.తిమ్మరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైతన్య భారతి ఆధ్యర్యంలో గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. సబ్ జైలు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, సాయిబాబా దేవాలయం వద్ద వున్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేశారు. రోటరీ క్లబ్, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గాంధీ బొమ్మలు సెంటర్లో వున్న విగ్రహానికి పూలమాలలేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాలవేశాఉ. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ నివాళులర్పించారు. జనసేన నాయకులు బి.వెంకట అప్పారావు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పారిశుధ్య కార్మికులు నిజమైన సేవకులుని జై భీం భారత్ పార్టీ నాయకులు జె.విజయ్ కుమార్ అన్నారు. గాంధీ జయంతినీ పురస్కరించుకొని ఆ పార్టీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. జె.కమల్ కుమార్, ఎం.వెంకట్రావు, ఎం.దేవారాజ్, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక వెన్నపూస కాలనీలోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం క్యాంపస్‌లో నివాళులర్పించగా విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.కోటిరెడ్డి మాట్లాడారు. ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి, ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయవాదుల భవనం వద్ద గాంధీ జయంతి నిర్వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వీరాంజనేయ చౌదరి మాట్లాడారు. ఎంఎన్ ప్రసాద్, పీజే లూకా, జి.సురేష్, ఎలేషాబాబు, అశోక్‌బాబు, బ్రహ్మం, డి.విజయ్, శేఖర్‌బాబు, డి.నాగరాజు, జి.హరిప్రసాద్, ఆంజనేయులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులు అర్పించారు. పివి సురేష్‌బాబు, పి.కృష్ణ, కరిముల్లా, సుభాని, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల కేంద్రమైన బెల్లంకొండలో గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావు, నాయకులు సైదయ్య, దుర్గారావు, లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. పుల్లారావు మట్లాడుతూ దేశంలో ఇప్పటికీ 40 శాతం మంది నిరక్షరాస్యులుగా ఉన్నారని, 30 శాతం మంది మూడు పూటల ఆహారానికి నోచుకోలేదని అన్నారు. ఈ పరిస్థితులను మార్చడంతోపాటు ప్రజల మధ్య మత సామరస్యం నెలకొల్పాలని. అదే గాంధీకి నిజమైన నివాళి అని చెప్పారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట


పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహనికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. జాతీయ బీ.సి సంక్షేమ సంఘం ప్రధాన కార్యాలయంలో లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వివిధ సంఘాల నాయకులు బి.శ్రీను నాయక్, బి.చిన్న నాయక్, పి.శ్రీనివాసరావు, పి.శివశ్రీను, డి.డేవిడ్, బి.రాంబాబు నాయక్, కె.నాగేశ్వరరావు, ఎం.పృథ్వీ సాయి, కె.నాగేశ్వరరావు, ఆర్.వెంకట్, వెంకట బుల్లోడు, తేజ, టి.వెంకట నాగేష్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

అంబేద్కర్ సెంటర్ సమీపంలోని గాంధీ విగ్రహనికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అహింసే ఆయుధంగా ఆయన చేపట్టిన స్వాతంత్ర్య పోరాటాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. చంద్రబాబు ఆరెస్టును వ్యతిరేకిస్తూ గాంధీ విగ్రహనికి టిడిపి నాయకులు వినతిపత్రాన్ని ఇచ్చారు. పలు చోట్ల నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఎం.చినఏసోబు, వైస్ చైర్మన్ పి.నరసింహారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.సాయిమార్కొండారెడ్డి, ఒ.చెన్నకేశవరావు, ఎం.వెంకటలక్ష్మీ, డాక్టరు రామచంద్రారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, జి.నాసరయ్య, పి.హరి, జి.సాంబశివరావు, జి.నాగేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, బి.రఘురామిరెడ్డి, ఎం.శ్రీనివాసశర్మ, బి.శ్రీనివాసరావు, కె.వెంకటబ్రహ్మారావు, కె.అనిల్‌కుమార్, వి.సుందరరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, శివారెడ్డి, ఆంజయ్య, సైదారావు, శ్రీను, వజ్రం నాయక్, కృష్ణవేణి, ధనలక్ష్మీ, సామ్రాజ్యం, విజయ పాల్గొన్నారు.



నరసరావుపేట


బెల్లంకొండ


చిలకలూరిపేట


మాచర్ల


రొంపిచర్ల




సత్తెనపల్లి

గాంధీజీకి ఘన నివాళి



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కన్న మాస్టారు తదితరులు

కన్న హైస్కూల్లో ..

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రైలుపేటలోని కన్న ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో సోమవారం గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు మాట్లాడుతూ సత్యం, అహింస అనే ఆయుధాలతో గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని, లాల్ బహదూర్‌శాస్త్రి నిస్వార్థంగా దేశానికి సేవ చేశారని, వారిని విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ..

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ బాలికల బిసి వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.సుచరిత, జిల్లా గరల్స్ కన్వీనర్ షేక్.ఆరిఫా, నాయకులు యు.వెంకటేష్, యు.మనోజ్ తదితరులు, విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే ఆయనకు అర్పించే నివాళి అని పేర్కొన్నారు.



గాంధీజి, లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి అర్పిస్తున్న ఉద్యోగులు

ఆర్టీసీ ఉద్యోగుల నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి వంటి త్యాగనిరతి, నిజాయితీ గల నేతలు, వారి బోధనలు నేడు దేశానికి ఎంతో అవసరం అని ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ అన్నారు. సోమవారం గాంధీజి, శాస్త్రిజీల జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎన్‌టిఆర్ బస్టాండ్‌లో ఆర్టీసి ఉద్యోగులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో తొలుత గాంధీ, శాస్త్రీజీ చిత్రపటాలకు గుంటూరు-1 డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ నరసింహారావు, గుంటూరు-2 ట్రాపిక్ సూపరింటెండెంట్ పూర్ణచంద్రరావు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రవిశంకర్, జి.రామకృష్ణ, మధు, యంవి.ఎస్ రామకళ్ళృష్ణ, ఆర్‌యస్.రావు, ఎన్‌ఎంయు నాయకులు శ్రీనివాసరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ఎల్ఐసి ఉద్యోగుల నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక కొరిటపాడులోని గాంధీజి విగ్రహానికి ఎల్ఐసి ఉద్యోగులు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ నేతృత్వంలో బ్రిటీషు వారి నుండి మనం సాధించుకున్న స్వేచ్ఛ, సాతంత్ర్యం వంటి హక్కులు కాపాడుకుంటూ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమానత్వం సాధించటమే గాంధీజి అర్పించే నివాళి అని ఎల్ఐసి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బి.వి.హనుమం తరావు అన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి విశ్రాంత డెవలప్‌మెంట్ ఆఫీసర్ల యూనియన్ నాయకులు టి.సంపత్, ఉద్యోగ, పెన్షనర్స్ సంఘాల నాయకులు వి.వి.కె.సురేష్, పి.ప్రభాకరరావు, ఎం.రాజేశ్వరరావు, పి.వి.ఎల్.ఎస్.ప్రసాద్, ఎస్.రాజశేఖర్, జె.రాజేంద్రప్రసాద్, వి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వైసిపి ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని గాంధీ విగ్రహానికి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర సలహాదారుడు నాగార్జున రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ శాంతి, అహింసే ఆయుధాలుగా చేసుకొని, జాతిపిత దేశ స్వాతంత్రం కోసం ప్రజలను నడిపించారన్నారు. అనంతరం కుంచనపల్లి గ్రామ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర సలహాదారుడు నాగార్జున రెడ్డిని వైసీపీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గుంటూరు జిల్లా కార్యదర్శి అమర నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు., ఇప్పటం సొసైటీ అధ్యక్షులు క మ్మిశెట్టి శివ నాగేశ్వరరావు, గ్రామ నాయకులు నల్లపు ప్రదీప్, బిరుదు గడ్డ విజయేందర్రావు, కూరపాటి సాంబిరెడ్డి, చాగంటి వెంకటరెడ్డి, దొంతి రెడ్డి తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి జిల్లా కలెక్టర్ నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక జిన్నాటవర్ సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు షేక్. మహమ్మద్ ముస్తఫా తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిఎంసి డిప్యూటీ మేయర్లు సజీలా, బాలవజ్రబాబు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, యంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు, జెసి జి.రాజకుమారి, వివిధ జిల్లా శాఖల అధికారులు గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక కొత్తపేట స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. గరికపాటి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బొమ్మదేవర వెంకటేశ్వరరావు, మాతంగి సత్యసాగర్, బేతాళ ప్రసాద్, హజ్గర్ ఆలీ, కె.రామారావు, లక్ష్మణరావు, రమేష్‌బాబు, సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో : స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు అధ్యక్షతన జిరిగిన కార్యక్రమంలో తొలుత గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.నాగసూర్యశశిధరరావు, కె.బుల్లియ్య, మేకల చిట్టిబాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో..: స్థానిక కొత్తపేటలోని తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. తహశీల్దార్ కె.రవిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిటి మూర్తి, విఆర్వోలు, విఆర్‌ఏలు, సిబ్బంది పాల్గొని గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.



అవగాహన ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-గుంటూరు

గాంధీజి ఆలోచనలు, సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తినిచ్చాయని, తన సిద్ధాంత బలంతో రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యవాదాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు అన్నారు. సోమవారం అవగాహన ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో గాంధీజి, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు.కార్యక్రమానికి యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో విద్యావేత్త ఇ.చంద్రయ్య, ఇంజినీరు సదాశివరావు, విద్యావేత్త సింగరయ్య, రచయిత్రి భాగ్యలక్ష్మి, కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ భావజాలం అందరికీ ఆదర్శం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహాత్మాగాంధీని అన్ని తరగతుల ప్రజలు ఆదరిస్తారని ఆయన భావ జాలం భావితరాలకు ఆదర్శప్రాయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. అమరావతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "గాంధీ-సనాతనం - ఆధునికం" అంశం పై చర్చా సోమవారం స్థానిక బ్రాడీపేట కొరటాల భవన్‌లో చర్చాకార్యక్రమం జరిగింది. సభకు ఆచార్య నాగార్జున విశ్వావిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఎ. సుబ్రహ్మణ్యం అధ్యక్షత



వహించారు. అహింస అనే ఆయుధంతో సహాయ నిరాకరణ సత్యాగ్రహం వంటి పోరాట రూపాలతో ఆయన చేసిన యుద్ధం సమకాలీన రాజకీయ రంగంలో సైతం అందరూ ఆచరించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. గాంధీజీ ఆశయాలను అమలు చేయడమే సమాజ, రాష్ట్ర, దేశాభివద్ధికి శరణ్యమని అన్నారు. గాంధీని మరిచిపోవడం అనేది ఎన్నటికీ జరగని పని అని అన్నారు. ప్రముఖ రచయితలు రాణీ శివశంకర్ శర్మ, కల్లూరి భాస్కరం ప్రసంగించారు.



వడ్డేశ్వరంలో స్థానికులతో మాట్లాడుతున్న డి వెంకటరెడ్డి

పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఏంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు వేసుకున్న ఇళ్ల స్థలాలను రెగ్యులర్ చేసి పట్టాలెవ్వాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నాయకులతో కలిసి, ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లి మండల రెవెన్యూ అధికారులు ఇళ్ల స్థలాల విషయమై నోటీసులు ఇచ్చారని, ఆందోళన చెందుతున్నామని కాలనీ వాసులు నాయకులకు తెలిపారు. సిపిఎం నాయకులు వెంకటరెడ్డి తాడేపల్లి మండల తాసిల్దారుని ఫోన్లో సంప్రదించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత 17 సంవత్సరాలుగా నివాసముంటున్న పేదల ఇళ్ల స్థలాలను రెగ్యులర్ చేసి, ఇళ్ల పట్టాలను ఇవ్వాలని తాడేపల్లి మండల్ తాసిల్దార్ ని ఆయన కోరారు. స్పందించిన తాసిల్దార్ నాగిరెడ్డి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం వడ్డేశ్వరం గ్రామ నాయకులు ఎస్ కే సాహెబ్, ఎస్ కే కాసింబి, కారసాల స్వాతి, కాలనీవాసులు వి కోటేశ్వరరావు, ముసలయ్య, లక్ష్మి, భ్రమరాంబ, అగ్నిసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



తోపుడు, టిఫిన్ బండ్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి: పట్టణంలోని సలాం హోటల్ సెంటర్, లంబాడీపేట, ముగ్గురోడ్డు ప్రాంతాలకు చెందిన కంచర్ల నాగేశ్వరరావు, బి.శారమ్మ, టి.రాణి చిరువ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి తోపుడుబండ్లు అవసరమని గుర్తించిన వైసిపి నాయకులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి మంగళవారం తోపుడు బండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్, ఎం.రోజా, కె.ఉదయరాజు తదితరులు పాల్గొన్నారు. కెఎల్‌రావు కాలనీకి చెందిన సంతోషి అనే మహిళకు టిఫిన్ బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవసుందరం, బత్తుల దాసు, టి.రామిరెడ్డి, సిహెచ్.మధు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫెడరేషన్ సభ్యులతో సన్మాన గ్రహీతలు

పలువురు జర్నలిస్టులకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పలు రంగాల్లో రాణిస్తున్న జర్నలిస్టులను సోమవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తెనాలి డివిజన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. స్థానిక సత్యనారాయణ టాకీస్ రోడ్డు టాలెంట్ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు మంచికలపూడి రవికుమార్ ఫెడరేషన్ లీగల్ సెల్ కన్వీనర్ గా, ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్ సాగర్ తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ స్టేట్ మీడియా సెల్ ఇంచార్జ గా, వైఎస్సార్సిపి డాక్టర్స్ సెల్ గుంటూరు జిల్లా కార్యదర్శిగా ఫెడరేషన్ డివిజన్ కార్యదర్శి దొండపాటి కోటేశ్వరరావు, ఫెడరేషన్ నియోజకవర్గ కార్యదర్శి పుట్ట పున్నయ్య ఎలోహిమ్ భక్తి చానల్ సిఇవో గానియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి దర్శకులు కనపర్తి రత్నాకర్ అధ్యక్షతన సభలో జర్నలిస్టులను అభినందించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవ సలహాదారులు బి సురేష్ బాబు, ఎస్ఎస్ జహీర్, జి ప్రభాకరరావు, జి ప్రకాశరావు, ఎ సాంబశివరావు, ఎం సుబ్బారావు, సభ్యులు బి చంద్రమోహన్, ఎస్ఎస్వి శేఖర్, వి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలకు ఉత్సాహంగా..

- 1300 మందికి పైగా విద్యార్థులు హాజరు
- 3 విభాగాలుగా పోటీలు
- నేడు విజేతల ప్రకటన

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా



గాంధీ జయంతి సందర్భంగా పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన లభించింది. నరసరావుపేట నియోజకవర్గంలోని నరసరావుపేట పట్టణం, మండలం, రొంపిచర్ల మండలంలతోపాటు సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 1300 మందికి పైగా పాల్గొన్నారు. పోటీలను విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు యు.వి.రామరాజు, పోటీల కన్వీనర్ కట్టా కోటేశ్వరరావు, విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కె.రామారావు, డి.శివకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్టా కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు, పోటీ తత్వం అలవర్చేందుకు పోటీలు నిర్వహించామని చెప్పారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు జాతిపిత మహాత్ముని చిత్ర లేఖనంపై పోటీ నిర్వహించగా 6, 7, 8 తరగతుల విద్యార్థులు మతసామరస్యం ఉట్టిపడేలా చిత్ర లేఖనం పోటీలు పెట్టామని, 9,10 తరగతుల విద్యార్థులకు గాంధీజి గ్రామ స్వరాజ్యం ఉట్టిపడే బొమ్మలు వేయించామని వివరించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేస్తామని, పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం అందిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా పోటీల పర్యవేక్షణకు ఇన్విజిలేటర్లుగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు 60 మందికి పైగా పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ ఆర్టిస్టులు జింకా రామారావు, బి.ప్రసాద్, ప్రముఖ చిత్రలేఖన ఉపాధ్యాయులు టి.తిరుమల లక్ష్మి, పల్నాడు కళాక్షేత్రం ట్రెజరర్ అష్రఫ్ అలీ, వేదాంతం రాంబాబు, డి.నాగేశ్వరరావు వ్యవహరించారు. విజేతల వివరాలను మంగళవారం విడుదల చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. చిత్రలేఖనం పోటీలకు సహాయ సహకారాలు అందించిన కృష్ణ చైతన్య కళాశాల డైరెక్టర్ కొల్లి బ్రహ్మయ్య, ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ రాజారెడ్డికి విజ్ఞాన కేంద్రంద నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బ్లాక్‌డే నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం నిర్వహించే బ్లాక్‌డేను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు మద్దతు తెలుపుతున్న లంఖింపూర్ ఖేరీకి చెందిన నలుగురు రైతులను కేంద్ర మంత్రి కుమారుడు తన వాహనంతో అక్టోబర్ 3న తొక్కించి హత్య చేశారని, అదే తేదీన బ్లాక్ డేగా జరపాలని జాతీయ కార్మిక, రైతు సంఘాలు నిర్ణయించాలని తెలిపారు. మంగళవారం ఉదయం నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందని, అందరూ పాల్గొనాలని కోరారు.



ధూళిపాళ్ల లే అవుట్‌ను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. మండలంలోని ధూళిపాళ్లలో అర్బన్ లేఅవుట్‌ను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. మౌళిక సదుపాయాలు కల్పించాలని, నిర్మాణాలను పూర్తి చేసేలా లబ్ధిదార్లను ప్రోత్సహించాలని చెప్పారు. పరిశీలనలో గృహనిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్‌రావు, డిఇ శ్రీనివాస్‌రెడ్డి, తహాశీలాదర్ సురేష్, ఎంపిడిఒ జివి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కె.షమీ వైసిపి నాయకులు ఆర్.పురుషోత్తం పాల్గొన్నారు.



నాగులేరు ప్రక్షాళన ప్రారంభం

ప్రజాశక్తి - దాచేపల్లి

దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నాగులేరు ప్రక్షాళన ఎట్టకేలకు సోమవారం ప్రారంభమైంది. వ్యర్థాలను పొక్లెయినర్ ద్వారా తొలగింపు చేపట్టారు.

ఎన్ఐఎ సోదాలకు ఖండన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఎన్ఐఎ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సోదాలు దుర్మార్గమని పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. పిడిఎం నాయకుల ఇళ్లలో విప్లవ సాహిత్య పుస్తకాలు ఉన్నాయంటూ సోదాలు నిర్వహించడం, సెల్ ఫోన్లు లాక్కొని పరిశీలించడం దుర్మార్గమని విమర్శిచారు. ఉదయం 6 గంటల నుండి ప్రజా సంఘాల నాయకుల ఇంళ్లపై సోదాలు చేసి భయభ్రాంతులకు గురి చేశారని, నరసరావుపేట మండలం లింగంగుంట్లలోని పిడిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ ఇంటిని సీజ్ చేశారని పేర్కొన్నారు. మండలంలోని జొన్నల గడ్డలో పిడిఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు ఇళ్లపై దాడులు చేశారని తెలిపారు. పౌరుల హక్కులకు భంగం కలిగించేలా ఈ చర్యలున్నాయని, ఉపా చట్టాన్ని, ఎన్ఐఎ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

- పరామర్శించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ రాజశేఖర్
- ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ఎంపీ హామీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట



స్థానిక అడ్డరోడ్ సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షేక్ వాజిదా, బ్రెయిన్ డెడ్ అయ్యి అవయవదానం చేసిన కట్టా కృష్ణ కుటుంబాలకు అండగా ఉంటామని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆ కుటుంబాలను వారు సోమవారం పరామర్శించారు. వాజిదా, కృష్ణ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నుండి ఈ కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు. పట్టణంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉందని ఎంపీ అన్నారు. చాలాకాలంగా ఈ ప్రయత్నాలు చేస్తున్నామని, ఏర్పాటుకు రూ.45 లక్షలవుతుందని చెప్పారు. ఈ మొత్తాన్ని తన ఎంపీ ల్యాడ్స్ నుండి కేటాయిస్తానని హామీనిచ్చారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు అంశాన్ని ఇటీవల శాసన మండలి సమావేశాల్లోనూ ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తీసుకెళ్లారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జి.లింకన్, ఎస్.కోటేశ్వరరావు, ఎవిఎం సుభానీ, జి.ఆంజనేయులు, ఎంవి.రత్నారెడ్డి, ఏలియా, డేవిడ్ పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజునా తరగతులు!

ప్రజాశక్తి-సత్తెనపల్లి

గాంధీ జయంతి సందర్భంగా విద్యాసంస్థలకు సెలవైనా సోమవారం కొన్ని ప్రైవేటు పాఠశాలలు తరగతులు నిర్వహించాయి. పదో తరగతి విద్యార్థులను హాజరవ్వాలని హుకుం జారీ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు ఆయా పాఠశాలలకు వెళ్లి పరిశీలించగా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్ధారణైంది. దీనిపై వారు డిప్యూటీ డిఇఒ, ఎంఇఒ దృష్టికి తీసుకెళ్లారు. తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు ఇస్తేనే చర్యలు తీసుకుంటామని ఎంఇఒ చెప్పారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.అమూల్య, నాయకులు తెలిపారు.



చేతిరాతపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని ఎండుగుంపాలెం జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన శ్రీ షేక్ జున్ను సాహెబ్ సారథ్యంలో కాలిగ్రాఫి ద్వారా చేతి వ్రాత శిక్షణిచ్చారు. పాఠశాల పూర్వ విద్యార్థి దావల రాజా సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం బి.రామలక్ష్మణ్, పాఠశాల విద్యా అభివృద్ధి కమిటీ సభ్యులు ఎన్.సాంబయ్య, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, పీడీ కె. శ్రీనివాసులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్.వి. సుబ్బారావు పాల్గొన్నారు.

23 ఏళ్లుగా ఉచిత వైద్యశిబిరాలు అభినందనీయం

శిబిరం ప్రారంభోత్సవంలో కొండవీడు హాస్పిటల్‌కు ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి ప్రశంస



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

హాస్పిటల్స్ స్థాపించిన దగ్గర నుండి హాస్పటల్ ఆధ్వర్యంలో 23 ఏళ్లుగా ప్రతిఏడాది గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని 'కొండవీడు' ముక్కు చెవి గొంతు హాస్పిటల్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గాంధీ చెప్పే సత్యాగ్రహం అహింస వంటి వాటిని గాంధీ ఆచరించారని గుర్తు చేశారు. శిబిరంలో 246 మందికి పరీక్షలు చేసి రూ.1.85 లక్షల మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. రూ.9 వేల వినికిడి పరీక్షలు, రూ.5 వేల రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవర్షిని, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ సుధీర్‌చంద్ర, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కల్యాణ్, ఆడియాలజిస్ట్ డాక్టర్ మణికంఠ , డాక్టర్ భూలక్ష్మి, మేనేజర్ మహేష్, అసిస్టెంట్ అశోక్ స్వామి పాల్గొన్నారు.

విలేకర్ల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - మాచర్ల : ఐజెయు పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకోని సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలో నిర్వహించారు. జర్నలిజంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాని ఎపియుడబ్ల్యూజె పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి భువన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత పట్టణంలో ప్రదర్శన చేశారు. మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భువన్ మాట్లాడుతూ పాత్రికేయులపై ప్రభుత్వాలు దాడులు, అక్రమ కేసులకు పూనుకుంటున్నారని విమర్శించారు.

రవికుమార్‌కు మరో రెండు పురస్కారాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వినుకొండ లిటిల్ ఛాంప్స్ అకాడమీ, బెజవాడ కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వినుకొండ పట్టణములో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సత్తెనపల్లికి చెందిన పౌరణిక కళాకారులు బి.రవికుమార్‌కు నేషనల్ విజన్ ఎక్స్‌లెన్స్, పౌరాణిక విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



పంటకాల్వకు మరమ్మతులు చేసి నీళ్లివ్వాలి

చిర్రావూరులో జనసేన దీక్షలు
సంఘీభావం తెలిపిన పలు రాజకీయ పార్టీలు



ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వ్యవసాయ పంట పొలాలకు నీరందించే ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలవ నేడు మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందని తక్షణం కాల్వకు మరమ్మతులు చేసి నీళ్లివ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో లైబ్రరీ సెంటర్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు. దీక్షా శిబిరంలో జనసేన నాయకులు తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, కమిటీ అధ్యక్షులు అంకం ఖాళీ, ఉపాధ్యాక్షులు పోకల శివయ్య, కె సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. దీక్షలకు సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సిపిఐ తాడేపల్లి మండల కార్యదర్శి మునుసూర్ సుహాన్, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసంగించారు. సీఎం నివాసానికి కూతవేటు దూరంలో 3600 ఎకరాలకు సాగునీరందించే ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ పంట కాలువ మురుగు మయమైందని అన్నారు. కుంచనపల్లి, ప్రాతూరు,గుండిమెడ, చిర్రావూరు, నూతక్కి, రామచంద్రపాలెం వరకు ఈ పంట కాలువ విస్తరించి ఉందని గతంలో సాగునీటి సంఘాలు ఈ పథకం నిర్వహణ బాధ్యతలు చేపట్టేవని ప్రస్తుతం రైతులే చూసుకోవాల్సి వస్తోందన్నారు. తాడేపల్లి మండలంలోని చిర్రావూరు గ్రామంలో కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. వ్యవసాయ పంట పొలాలకు నీరందించే ఆంధ్రరత్న పంపింగ్ స్కీం పంట కాలవ నేడు మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందని, దీంతో పొలాలు దెబ్బతిని, రైతులు పంటల నష్టపోవాల్సి వస్తుందన్నారు. సాగునీటిని విడుదల చేసే మోటార్లు సైతం మరమ్మతులు చేయాల్సి రావడంతో ఖర్చులు భరించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పంట కాలవకు సమీపంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలలో వ్యర్థపు మురుగునీరు పంట కాలవలో కలవకుండా ఇరిగేషన్ అధికారులు, కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పంట పొలాలలో ఉన్న డ్రైనేజీ కాలువ పూడుకు పోవడం వలన వర్షాలు పడినప్పుడు పంటలన్నీ మునుగుతున్నాయని, పంట పొలాలలోని వర్షపు నీరు బయటకు పంపేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డ్రైన్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం చిర్రావూరు గ్రామ నాయకులు మేడూరి పాములు, బి గోపాల్ రావు, పి శివ నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, టీడీపీ తాడేపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నేటి నుంచి సిపిఎం పాదయాత్ర

ఉండవల్లి సెంటర్‌లో బహిరంగ సభ

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళవారం ఉదయం ఉదయం తొమ్మిది గంటల నుంచి మంగళగిరి నియోజకవర్గ సిపిఎం పాదయాత్ర ప్రారంభమవుతుందని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉండవల్లి సెంటర్‌లో ఎనిమిది గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉండవల్లి సెంటర్ నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర ఈ నెల 12వ తేదీ వరకు నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో పర్యటిస్తుందని వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో పాదయాత్ర బృందానికి అందజేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16వ తేదీ మంగళగిరి ఎంటిఎంసి కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం సభ్యులు, అభిమానులు, ప్రజలు పాదయాత్రలో పాల్గొనాలని కోరారు.

గ్రామస్వరాజ్యం అమలు చేశాం : అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గాంధీజీ గ్రామ స్వరాజ్య ఆశయాన్ని ఆచరణలో అమలు చేసి చూపిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. గ్రామ సచివాల యాల ఏర్పాటు ద్వారా పల్లెలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్ది, మహాత్ముడు కన్న కలలను సీఎం జగన్ సాకారం చేసినట్లు ఆయన వెల్లడించారు. బందావన్‌గార్డెన్స్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియంలో సోమవారం హెల్దీ-వెల్దీ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త గోపవరపు శివ ఎన్‌టిఆర్ స్టేడియానికి బహుకరించిన వాటర్ కూలర్‌ను లేళ్ళ అప్పిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, డాక్టర్ సాయి చైతన్య, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకష్ణ (ఆచారి), మోతుకూరి వెంకటరత్నం, షేక్ లాల్ వజీర్, మాజేటి రాము, కొత్తమాసు శ్రీనివాసరావు, కోట నరేంద్ర, కెవి మారుతి, నగేష్, సింగు నరసింహారావు చౌదరి, చందోలు శివ, కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ప్రదర్శనలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రిలే దీక్షల అనంతరం పోలీసుల ఆంక్షల నేపథ్యంలో కొమ్మినేని గార్డెన్స్ లోని దీక్ష శిబిరం వద్దే కోవెలమూడి రవీంద్ర (నానీ) అధ్వర్యంలో "కొవ్వోతుల ప్రదర్శన" జరిగింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కొవ్వొత్తుల ర్యాలీతో మూసుకుపోయిన కళ్ళు తెరిపించాలని నినాదాలు చేసారు. అంతకు ముందు చంద్రబాబునాయుడు, భువనేశ్వరికి మద్ధతుగా టిడిపినాయకులు కొమ్మినేని గార్డెన్స్‌లో నిరాహార దీక్షలు చేశారు. అమరావతి రోడ్డు హిందూ ఫార్మసీ వద్ద టిడిపి నాయకులు ఉయ్యూరు శ్రీనివాసులు దీక్ష చేశారు. పాత గుంటూరులో టిడిపి నాయకులు నశీర్ అహ్మద్ ఆధ్వర్యంలో దీక్షలు చేశారు.





తాడిబోయిన బ్రదర్స్ అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో యాదవ సంఘం నాయకులు తాడిబోయిన గంగాధర్ యాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని తాడిబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, వైఎస్ఆర్సిపీ నాయకులు తోట శ్రీనివాస్ యాదవ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు దొడ్డక కష్ణ, దానబోయిన నాగయ్య, అన్నపరెడ్డి రామకష్ణారెడ్డి, తాడిబోయిన సుబ్బారావు, తోట సాంబ, మునగాల చంద్రశేఖర్, తాడిబోయిన సురేష్ యాదవ్ అండ్ బ్రదర్స్, తోట తరుణ్, విష్ణు, బిజెపి నాయకుడు తుల్లిమిల్లి శ్రీనివాస్, బాపనపల్లి సుబ్బారావు సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.



నోవా ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన నోవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్థానిక మహేంద్ర కాలనీలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ నోవా అజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం చేసే ప్రతి పనిలోనూ తృప్తి ఉంటుందన్నారు. థామస్ రిఫ్యూజ్ మెమోరియల్ ఆధ్వర్యంలో గతంలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, వాటి కొనసాగింపుగా 200 మందికి దుప్పట్ల పంపిణీ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



పురస్కారాలు అందజేస్తున్న గురుపీఠ పురస్కార సమితి బృందం

పలువురికి గురుపీఠ పురస్కారాలు

ప్రజాశక్తి-తెనాలి

గాంధీ జయంతి సందర్భంగా బోయపాటి నాగేశ్వరరావు, సుభద్రాదేవి గురుపీఠ పురస్కారాలను ఆచార్య పిసిపాటి కామేశ్వరి జయలక్ష్మి, సుగ్గుల గిరిధరరావు అందుకున్నారు. స్థానిక నాజరుపేట హిందీ ప్రేమ్ మండలిలో బోయపాటి దంపతుల గిరిపీఠ పురస్కార సమితి నిర్వహించిన పురస్కార సభకు హిందీ ప్రేమ్‌మండలి అధ్యక్షులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ ప్రచారంలో బోయపాటి దంపతులు ఎనలేని కృసి చేశారన్నారు. పురస్కార గ్రహీత ఆచార్య పిసిపాటి కామేశ్వరి జయలక్ష్మి మాట్లాడుతూ ఎన్ని సత్కారాలు అందుకున్నా, బోయపాటి దంపతుల గురుపీఠ పురస్కారాలకు సరిరావన్నారు. ఆ దంపతులతో వారికున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. సుగ్గుల గిరిధరరావు మాట్లాడుతూ బోయపాటి దంపతుల గురుపీఠ పురస్కారాన్ని అందుకోవటం మధురమైన అనుభూతిగా చెప్పారు. కార్యక్రమంలో ఈలప్రోలు శ్రీనివాసరావు, హిందీ ప్రేమ్‌మండలి బృందం, పురస్కార సమితి సభ్యులు పాల్గొన్నారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఎన్ఐఎ విస్తృత సోదాలు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సోమవారం వివిధ ప్రాంతాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు దాడులు నిర్వహించారు. తాడేపల్లి, పొన్నూరు,సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.గతంలో మావోయిస్టుల కదలికలు తీవ్రంగా ఉన్న రోజుల్లో వారితో సన్నిహిత సంబంధాలు కల్గిఉన్నారన్న అభియోగాలపై సోదాలు జరిపారు. గత పదేళ్ల గా జిల్లాలో మావోయిస్టు ప్రభావం లేని పరిస్థితుల్లో ఇప్పుడు తమ ఇళ్లపై దాడులు చేయడం ఏమిటని ఆయా సంఘాల నాయకులు మండిపడ్డారు. తాడేపల్లి పట్టణంలోని మహానాడు, డోలాస్‌నగర్ ప్రాంతాల్లో బత్తుల రమణ ఇంట్లో సోదాలు జరిగాయి. ఇతను పికెఎస్ రాష్ట్ర ట్రెజరర్‌గా పని చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు వెల్లడించారు. అలాగే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా కూడా పని చేస్తున్నట్లు తెలిపారు. డోలాస్‌నగర్‌లో నివాసం ఉంటున్న నడికుడి క్రాంతికుమార్ ఇంట్లో కూడా సోదాలు నిర్వహించారు. ఈయన స్టేట్ ఇసి మెంబర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరి ఇళ్లల్లో పలు కీలక పత్రాలతో పాటు ఆధార్, రేషన్ కార్డులు, మొబైల్ సిమ్‌కార్డులు, బ్యాంకు పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 11న హైదారాబాద్‌లో విచారణకు హాజరుకావాలని నోటీసులు అందజేశారు. ఎన్ఐఏ అక్రమ సోదాలను న్యాయవాది పచ్చల శ్యామ్ ఖండించారు. నిజంగా ఎన్ఐఎ సోదాలు జరపాల్సి వస్తే రాష్ట్ర సంపదను, దేశ సంపదను దోచుకుంటున్న రాజకీయ నాయకుల ఇళ్లల్లో జరపాలని కోరారు. మంగళగిరి మండలం నవులురు మక్కేవారి పేట లోని పచ్చల సిప్పోర, కిరణ్ నివాసంలో ఎన్ఐఎ సోదాల్లో 7 విప్లవ సాహిత్య పుస్తకాలు సీజ్ చేసి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సిప్పొరా మీడియాతో మాట్లాడుతూ భర్త కిరణ్ అనారోగ్య కారణాల వల్ల గత కొంత కాలంగా కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. పొన్నూరులో పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి, పొన్నూరు ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ టి రాజారావు నివాసంలో తనిఖీలు చేశారు. రాజారావు విలేకరులతో మాట్లాడుతూ వామపక్షాలు, ప్రజాసంఘాలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందన్నారు. సిఎల్‌సి రాష్ట్ర సంఘానికి ప్రత్యేక బ్యాంకు ఖాతాలు గురించి, ఏదైనా రాజకీయ పార్టీల ప్రమేయం, మావోయిస్టులకు ఉన్న సంబంధం, సి ఎల్ సి సమావేశాల నిర్వహణకు నిధుల సేకరణ గురించి ఎన్ఐఏ బందం సమాచారం అడిగి తెలుసుకుందని ఆయన వివరించారు. సత్తెనపల్లిలో ప్రజాకళామండలి రాష్ట్రకోశాధికారి నాగేశ్వరరావు నివాసంలోసోదాలు నిర్వహించారు.



పొన్నూరులో మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రాజారావు

ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు కృష్ణవేణి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక శంకరభారతి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 1న అండర్ -18 బాలబాలికల జట్లు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థి బి అలేఖ్య, వై శిరీష ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన తమ కళాశాల విద్యార్థులు ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు చిత్తూరు జిల్లా యాదమరిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రాష్ట్రస్థాయిలో ఆడనున్న విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటి కళాశాలకు, తల్లిదండ్రులకు పల్నాడు ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాతాని పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ అధ్యాపకులు ఉన్నారు.


అలేఖ్య ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

కొనసాగిన సమస్యాత్మక బోర్డుల తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న సమస్యాత్మక బోర్డ్‌ల తొలగింపు కార్యక్రమం రెండో రోజూ కొనసాగింది. రోడ్‌సేఫ్టీ కమిటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు పొన్నూరు రోడ్డు, గడ్డిపాడు చెరువు, మంగళగిరి రోడ్డు, కలెక్టర్ బంగ్లా రోడ్డు, చిలకలూరిపేట రోడ్ వై జంక్షన్‌ల వద్ద ఉన్న బోర్డులను తొలగించారు. ప్రజా ప్రయోజనాల దష్ట్యా ఇబ్బందికరంగా ఉన్న బోర్డ్‌ల తొలగింపునకు ఆయా ఏజన్సీల ప్రతినిధులు సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటి ప్లానర్లు బాబురావు, అజయ్‌కుమార్, మురళి, టిపిఎస్‌లు, టిపిబిఓలు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోర్డులను తొలగిస్తున్న సిబ్బంది





మాట్లాడుతున్న చాంద్‌బాషా

కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. స్థానిక నగరంపాలెంలోని ఎపిజిఇఎ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా మాట్లాడుతూ ఇటీవల ఎపి క్యాబినెట్, రాష్ట్ర అసెంబ్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లు ఆమోదించటం హర్షణీయం అన్నారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలని, జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ హుసేన్ ఖాన్, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సమన్వయంతో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయటానికి అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆరోగ్య సురక్షపై కలెక్టరేట్ నుండి జిల్లాలోని యంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, వైద్యాధికారులతో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారితో కలసి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి రోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభించాలని స్పష్టం చేశారు. వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్, మెడిసన్‌కు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వెయ్యి కేస్‌షీట్లు, పట్టణ పరిధిలో వైద్య శిబిరాలకు 1500 కేస్‌షీట్లు పంపిణీ చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులకు సూచించారు. వైద్య శిబిరాలల్లో అవసరమైన మందులు అందుబాటులో వుంచుకోవాలన్నారు. అక్టోబర్ 6వ తేదీ వరకు రూపొందించిన షెడ్యూల్ ప్రకారమే శిబిరాలు నిర్వహించాలని, తదుపరి రీ షెడ్యూల్ చేసుకొని అదనపు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 3వ తేది జిల్లా వ్యాప్తంగా గుంటూరు, మంగళగిరి, పొన్నూరు అర్బన్ ప్రాంతాలలో, వేజెండ్ల, ఈమని, పెద పలకలూరు, చినపలకలూరు, కాకుమాను, తూములూరు, మేడికొండూరు, అబ్బినేని గుంటపాలెం, ఫిరంగిపురం, కోేపురం, వెంకట పాలెం తదితర ప్రాంతాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెసి రాజకుమారి మాట్లాడుతూ శిబిరాలలో అన్ని వైద్య పరీక్షలు ఒకే చోట చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు చికిత్స నిమిత్తం రిఫరల్ ఆసుపత్రికి పంపే రోగుల కేష్ షీట్స్‌ను అందు బాటులో వుంచుకొని, వారికి అందిస్తున్న చికిత్సపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా మొదటి రోజు 6800 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. స్పెషల్ డాక్టర్లను 80 మందిని బాపట్ల, పల్నాడు జిల్లాలకు పంపడం జరిగిందన్నారు. జిల్లాలో మందుల కొరత లేదని, అవసరం మేర మందులు అందుబాటులో వున్నాయన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జెసి

ఉపాధ్యాయులపై సామాజిక బాధ్యత

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఏర్పాటైన గురుకుల విద్యా సంస్థలలో పనిచేసే గురువులు మరింత సామాజిక బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సమావేశ మందిరంలో వి. ఎస్.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా పాఠ్యాంశాలతో పాటు కంప్యూటర్, ఆంగ్ల మాధ్యమం, నైపుణ్యాలు, కరెంట్ అఫైర్స్ వంటి వాటిపై తప్పనిసరి బోధనాంశాలుగా ఉండేలా చూడాలని కోరారు. గురుకుల విద్యాలయాల్లో చదివి కలెక్టర్లుగా రామకృష్ణారావు, కాంతిలాల్ దండే, ఢిల్లీరావు, ప్రస్తుత గుంటూరు జాయింట్ కలెక్టర్ రాజకుమారి లాంటివారు ఉన్నతంగా రాణించటం గురుకుల విద్యాసంస్థలకు గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయులను గుర్తించి సత్కరిస్తున్న విఎస్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఏపీ ఆర్.ఈ.ఐ.సొసైటీ కార్యదర్శి ఆర్.నరసింహారావు, మహాత్మా జ్యోతిరావుపూలే బిసి ఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి ఎ కృష్ణమోహన్, ఏపీ ఆర్ఈఐ ఎస్సి జి.వెంకటరమణ, గురుకులాల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి మధుసూదన్‌రావు, మాజీ అధ్యక్షులు రవిచందర్, బిసిఆర్ఈఐటిఏ రామ్మోహన్‌రావు. డాక్టర్ పి.వి.మల్లేశ్వర్, రాపోలు జగన్, డి.గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల్ని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

పాఠశాలల గ్రాంట్లు వందశాతం విడుదల చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాలల గ్రాంట్లు వందశాతం వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.రమణ, వి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గుంటూరు జోన్ ప్రాంతీయ సమావేశం సోమవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు ఆవుల తిరుమలేష్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ప్రధానోపాధ్యాయులు నేడు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను, నాడు-నేడు పనులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, పాఠశాల నిర్వహణ, గ్రాంట్లు విడుదల కాకపోవటం, కరెంటు బిల్లులు చెల్లింపు సమస్య తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే సత్వరం చెల్లించాలని, ఎఫ్ఎ-2, ఎఫ్ఎ-4 ప్రశ్నాపత్రాలు డిసిఇబిల ద్వారా ముద్రించి సరఫరా చేయాలని, ప్రతి ఉన్నత పాఠశాలకూ బోధనేతర సిబ్బందిని నియమించాలని, సబ్జెట్ టీచర్ల కాంప్లెక్స్‌లను రోజుకు ఒక సబ్జెక్ట్ చొప్పున నిర్వహించాలని పలు తీర్మానాలు సమావేశంలో ఆమోదించారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి సివివి సత్యనారాయణ, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రమణ

గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

ఆర్‌విఆర్‌లో గాంధీ జయంతిలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి అనే మహాత్మాగాంధీ నినాదాన్ని విజయవంతం చేయటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. గాంధీజయంతిని పురస్కరించుకొని సోమవారం కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గాంధీ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌సిసి బాలుర విభాగం ఆఫీసర్ డాక్టర్ తారాచంద్, బాలికల విభాగం ఆఫీసర్ డాక్టర్ ఉషాక్రాంతి పర్యవేక్షణలో విద్యార్థులు కళాశాల సమీపంలోని పలు గ్రామాల్లో పర్యటించి, రోడ్లపై చెత్తను వ్యర్థాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ గాంధీజి కలలు కన్న స్వరాజ్య నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

మహాత్ముని మార్గం అనుసరణీయం

విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మా గాంధీ మార్గం సర్వదా ఆచరణీయమని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో సోమవారం జాతిపిత గాంధీ 154వ జయంతి, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు. లావు రత్తయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందనే విషయాన్ని ఆనాడే చెప్పిన ఘనుడు గాంధీజి అని తెలియజేశారు. బాపూజీ కలలు కన్న ఆశయాలను నెరవేర్చవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విజ్ఞాన్స్ వైస్‌చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ మార్గాన్ని అనుసరించి చూపితే అదే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని తెలియజేశారు.కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.ఎస్. రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లావు రత్తయ్య